నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | ఏప్రిల్ 08, 2024 | www.navatelangana.com

సెల్ ఫోన్ గొడవ.. పోయిన మనిషి ప్రాణం



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని అయోధ్య నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని జీడిగుట్ట తండాలో సెల్ఫోన్ గొడవతో వ్యక్తి ప్రాణం పోయిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం జీడిగుట్ట తండా గ్రామస్తులైన కేతవత్ నాను (36). అదే తాండకు చెందిన వారి పాలు బాగాస్తులైన కేతవత్ సంతోష్ ,రాందాస్, కేతావత్ ,రుక్కమ్మ ,కేతవత్ దేవి, సెల్ఫోన్ విషయంలో గొడవపడ్డారు. వీరంతా కలిసి కర్రలతో కేతవత్ నాను పై దాడి చేశారు. ఆయన తలకు బలమైన గాయం కావడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై మృతుని భార్య చిట్టి బాయ్ ఫిర్యాదు మేరకు పై నలుగురిపై 302 మర్డర్ కేసు నమోదు చేయడమైనది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడే జగబోయినపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- సద్వినియోగం చేసుకోవాలి :పాస్టర్ పరంజ్యోతి

నవ తెలంగాణ మిడ్జిల్

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జగబోయినపల్లి గ్రామంలో ఆశయం అండ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు పాస్టర్ పరంజ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద ప్రజల కోసం ఉచితంగా షుగర్, బీపీ , దంత పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి మిడ్జిల్ మండలం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని పరీక్షలు నిర్వహించినాక మందులు కూడా ఉచితంగానే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ సిహెచ్ దేవరాజు, బ్రదర్ ఎబినేజర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ రోజుల్లో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకుంటే వేల రూపాయలు ఖర్చు అయితున్నాయని పేదలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే ఉచితంగా అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల అసెంబ్లీ కాంగ్రెస్ పరిశీలకుడిగా మహ్మద్ అక్బర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ మైనార్టీ విభాగం మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ అక్బర్ నియమితులయ్యారు. ఈ మేరకు అలిండియా కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, తెలంగాణ ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మహ్మద్ అక్బర్ కాంగ్రెస్ పార్టీలో ఎన్ఆర్ఐ విభాగంలో చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన డీసీసీ ఓవర్సీస్ (సౌదీ అరెబియా) కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. మహ్మద్ అక్బర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహబూబ్నగర్ అసెంబ్లీ పరిశీలకుడిగా నియామకం చేసిన ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్ ఇమ్రాన్ ప్రతాపురి, వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మీతోపాటు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్. రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

మల్లేష్ యాదవ్ కుటుంబానికి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ- బాలానగర్

బాలనగర్ఉడిత్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ మాతృమూర్తిరాలు జి. లింగమ్మ (80). గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిరిజన నాయకులు జె.లక్ష్మణ్ నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, భారస మండల ప్రెసిడెంట్ శ్రీనివాస రావు,మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేష్,సుభాష్ రెడ్డి,ఆవుల నరేందర్, మంజు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య,సత్యం,ఆవుల నర్సింలు ,ఎర్రబాగానీ యాదయ్య, డా,నరసింహులు యాదవ్,శరత్, కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. .

కొనసాగుతున్న పోలింగ్ సిబ్బంది మొదటి శిక్షణ

- ముగిసిన పీఓ/ఏపీఓ ల శిక్షణ
- గైర్హాజరైన వారికి సోమవారం చివరి ఛాన్స్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి శిక్షణ కొనసాగుతోంది. శని, ఆది వారాల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ పూర్తయ్యిందని జిల్లా పోలింగ్ శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఆదివారం మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రోజుకు రెండు బ్యాచుల చొప్పున మొత్తం నాలుగు బ్యాచులుగా శిక్షణ పూర్తయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ శిక్షణా తరగతులను సంబంధిత సహాయక రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించారు. సిబ్బంది పోలింగ్ విధుల్లో జాగ్రత్తగా అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా, విధులు నిర్వహించాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 6 వ తేదీ నుండి మొదటి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారని. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం నాడు 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా గైర్హాజరైన వారు సోమవారం నాడు హాజరు కావచ్చని, ఎటువంటి సమాచారం లేకుండా గైర్హాజరైన వారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి .రవీందర్, సహాయక రిటర్నింగ్ అధికారులు నవీన్, ముకుంద రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది. 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనంలో ఎండిపోతున్న మొక్కలు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని హరితహారం పేరుతో ప్రభుత్వాం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. నర్సరీల నిర్వహణ మొక్కలు నాటుట వాటి సంరక్షణ నీరు సరఫరా ఇలా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు.... అధికారుల పర్యవేక్షణ లేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నిర్వీర్యమవుతున్నాయి. ఇప్పటికే వేసవి ప్రభావం మొక్కలపై తీవ్రంగా చూపుతుంది. మండలంలోని 22 గ్రామ పంచాయతీల లొ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. 22 గ్రామపంచాయతీలలో,1,2 గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలకు మొక్కలకు నీరు పట్టడం జరుగుతుంది..మిగతా గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలొ మొక్కలు ఎండిపోయిన కూడా పట్టించుకునే నాధుడే లేకపోవడం లేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పల్లె ప్రకృతి వనాలకు ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటారు వాటి సంరక్షణ మర్చిపోవడం ఎండకు మొక్కలు ఎండిపోతున్నాయి. కానీ పల్లె ప్రకృతి వనాలు నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోని మొక్కలకు నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



రిజర్వాయర్ నిర్మాణం..
మైలారంకు నష్టం

- రిజర్వాయర్ నిర్మాణం వద్దంటూ ఆందోళన
- అనుమతులు ఉన్నాయ్ అంటున్న కాంట్రాక్టర్లు
- గత ప్రభుత్వంలోనే రిజర్వాయర్ అనుమతులు
- రెండు అడ్డుకుంటామంటున్న గ్రామస్తులు



నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని మైలారం గ్రామ సమీపాన ఉన్న మైలారం గుట్ట పై మైనింగ్ తవ్వకాలను జరిపేందుకు గత 2021 సంవత్సరంలోనే కాంట్రాక్టర్లు జెసిబి లతో తవ్వకాలు జరిపేందుకు రాగా, అప్పట్లో గ్రామస్తులు అందరూ మైలారం గుట్టపై తవ్వకాలు జరపరాదంతో ఏకధాటిగా అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల కూడా మైలారం గుట్టపై తవ్వకాలు జరిపేందుకు మళ్లీ కాంట్రాక్టర్లు జెసిబి లతో రాగా గ్రామస్తులు అందరూ ఏకధాటిగా తవ్వకాలు జరపడాలంటే అడ్డుకున్న సంఘటన జరిగింది. గుట్టపై తవ్వకాలు జరిగినట్లయితే తమ గ్రామం ఉనికి పూర్తిగా కనుమరుగవుతుందని పశువులు గొర్రెలు మేకలను మేపుకునేందుకు తమకు ఎలాంటి ఆధారం లేదని అడవులలోకి వెళ్లేందుకు కూడా అనుమతులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టి



పరిస్థితిలోనూ గుట్టపై తవ్వకాలు జరిపేందుకు తాము ఒప్పుకోమని ప్రభుత్వంతో అడిగి ఆపేందుకు ఎంతవరకైనా వెళ్తామని వారు చెప్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని మైలారం గ్రామం లేకుండా పోతుందని అనడంతో గ్రామస్తులందరం ఐక్యతతో ఉండి రిజర్వాయర్ నిర్మాణం పట్ల ఎంతో కాలంగా ఆందోళన జరుపు తున్నామని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణం అంటూ గుట్టపైన తవ్వకాలంటూ గ్రామస్తులను ఆందో ళనకు గురి చేస్తున్నారని ఇది ఎంత వరకు ప్రభు త్వాలకు అధికారులకు సమంజ సమని వారు ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు.

జరిపేందుకు తమకు అనుమతులు ఉన్నాయని గతంలో గ్రామ పంచాయతీ ద్వారా కూడా తీర్మానం ఉన్నదని కాంట్రాక్టర్లు తెలుపుతున్నారు. గ్రామపంచాయతీ వారు అప్పట్లో తప్పుడు తీర్మానాలు ఇచ్చారని గ్రామస్తుల సమక్షంలో గ్రామసభ నిర్వహించకుండా కొందరి వ్యక్తుల ఫోర్జరీ సంతకాలతో గ్రామ తీర్మానం చేసుకోవడం ఎంత వరకు సమంజసం అన కాంట్రాక్టర్లను కాంట్రాక్టర్లను నిలదీశారు.

మైలారం గుట్టపై మైనింగ్ తవ్వ కాలను అడ్డుకుం టా వ ం ని

మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన ప్రజానికం ప్రతిరోజు ఏదో ఒక ఆందోళనకర వాతావరణంలో జీవనం గడుపుతున్నారని మన ఊరు ఉండదంట.. రిజర్వాయర్ నిర్మిస్తే నీటి జాలుకు ఇండ్లు తడుస్తాయంట, పంటలు పండవంట, వ్యవసాయ భూములు నీటి ఊట ఎక్కువయ్యి సవుడు భూములు అవుతాయంట.. మనం అందరం మల్ల ఎక్కడెక్కడికు వెళ్ళిపోతామంట అంటూ రిజర్వాయర్ నిర్మాణం పట్ల ఇంతకాలం ఆందోళన చెందిన మైలారం గ్రామ ప్రజలకు ఇటీవల కొత్తగా మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరుపుతారంట! అంటూ ప్రచారం జోరందుకున్నది. గుట్ట మొత్తం దుమ్ము రేగిపోతదంట ఇండ్లలకు రాళ్లు రప్పలు దుమ్ము ధూళి వస్తదంట, పశువులు గొర్రెలు మేకలు మేపుకునేందుకు గుట్ట ఉండదంట ఇండ్లు బ్లాస్టింగ్లకు నెర్రెలు వస్తాయంట కూలిపోతాయంట'.. అంటూ మరో కొత్త రకం ఆందోళన గ్రామస్తులను వేధిస్తోందని' పలువురు అభిప్రాయపడుతున్న వైనం..



అదేవిధంగా రిజర్వాయర్ నిర్మాణానికి వస్తే కూడా గ్రామానికి ఇబ్బంది కలవకుండా రిజర్వాయర్ నిర్మించు కోవచ్చని అందుకు కూడా అడ్డుకుంటామని గ్రామ ప్రజలు ముక్త కంఠంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు స్పందించి తమ గ్రామానికి ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసు కోవాలని మైనింగ్ తవ్వకాలను ఆపాలని రిజర్వాయర్ నిర్మాణాన్ని తమకు దూరంగా నిర్మించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తున్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం

- మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి.



నవతెలంగాణ -బాలానగర్

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ ఉమ్మడి మండలం రాజాపూర్ మండల కేంద్రంలో షా గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ నా గెలుపుకు మీరే కారణం గ్రామస్థాయి నుండి పని చేస్తేనే నేను గెలుస్తాను ఎప్పుడు మీకు అందు బాటులో ఉంటూ మీరు అడిగిన సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత నాది అని ఆయన అన్నారు. ఇచ్చిన మాట తప్పనని ఆయన అన్నారు. గ్రామాలలో రోడ్లు సీసీ రోడ్లు బీటీ రోడ్లు నేను ఎల్లవేళలా మీ ఇంటర్నే ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. చేతి గుర్తుకు ఓటు ఉమ్మడి మండలం 10వేల ఓట్లు వేసి గెలిపిస్తే చాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జడ్చర్ల శాసనసభ్యులు మాట్లాడుతూ బాలానగర్ నుండి వివిధ గ్రామాలకు రోడ్లకు మరమ్మతుల కోసం నిధులు చేస్తున్నానని ఆయన అన్నారు. ఒక సంవత్సరం టైం ఇవ్వండి మీ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత మాది అని అన్నారు. జడ్చర్లలో బైపాస్ రోడ్డు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. జడ్చర్ల నుండి ఢిల్లీ



వరకు ప్రభుత్వము మనదే వస్తే ప్రజల సమస్యలన్నీ పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఇప్పటికే బాలానగర్ నుండి గంగాపూర్ వరకు బిటి రోడ్డు మంజూరు అయిందని రాజాపూర్. రంగారెడ్డి గూడా డబల్ రోడ్డు మంజూరు అయిందని ఆయన అన్నారు. పార్టీని గెలిపించే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ ప్రజలకు సేవ చేసేందుకు మమున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికైనా ప్రజలు బీజేపికి ఓటు వేయ కుండా కాంగ్రెస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపి ంచాల ముఖ్య కార్యకర్తల సమా వేశంలో అన్నారు. అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి కార్యకర్తలు ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని చెప్పాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు శంకర్ నాయక్. రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి. మాజీ మండల ఆది రమణారెడ్డి, సాదు వెంకటరెడ్డి, కేఎస్ఆర్ వెంకటొరెడ్డి ఎంపీటీసీలు హాజరయ్యారు.

వర్గీకరణ నిర్ణయాలలో బీజేపీ పాత్ర శూన్యం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్ మాదిగ
- అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా
- వర్గీకరణ కోసం కాదు టిక్కెట్ కోసమే ఎంపీ రాములు బీజేపీలోకి.



నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్గీకరణ నిర్ణయాలలో బీజేపీ పాత్ర శూన్యమని, వర్గీకరణ కోసం ఎంపీ రాములు ఆయన కుమారుడు భరత్ బీజేపీలో చేరినట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొనడం హాస్యాస్పదమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్ మాదిగ అన్నారు. వర్గీకరణ అంశంలో బీజేపీ మోసం చేయడం ఖాయమని కాకినాడ తీర్మానం లాంటిదే వర్గీకరణ అంశమని అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మల్లురవి అందరివాడని ఏ ఒక్క సామాజిక వర్గానికి ఆయన సేవలు అందించలేదని అన్ని వర్గాలను సమాన దృష్టితో ఎప్పుడు ఎవరికీ ఏ సమస్య ఏర్పడిన అండగా నిలిచి వాటిని పరిష్కరించిన నాయకుడని అన్నారు. 1991,98లో ఎంపీగా గెలుపొందిన మల్లురవి అందించిన సేవలతో ఈ ప్రాంత ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. అన్ని వర్గాలను కులాలను సమదృష్టితో చూడడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు రేవంత్ రెడ్డికి అండదండగా ఉంటూ పాదయాత్రలో కూడా ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు మాదిగలకు మోసం చేయలేదని వర్గీకరణను దృష్టిలో ఉంచుకొని గతంలో ఉషా మెహరా కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికి సుప్రీంకోర్టు లో కేసు కొనసాగుతుందని తీర్పులో ఈ కమిటీ నివేదిక ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో అనేక పర్యాయాలు ఈ స్థానంలో మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు.కొందరు దురు ద్దేశంతో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని మల్లురవి మాల సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేయలేదని ఆయన భార్యా ,కోడలు కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారని గుర్తించుకోవాలన్నారు. మాల మాదిగల అంశం పక్కనపెట్టి సేవకుడిగా పేరు ఉన్న మల్లు రవికి మాదిగలు మద్దతుగా నిలవాలని కోరారు. వర్గీకరణ ఉద్యమంలో బిజెపి ఏనాడు అండగా నిలవలేదని టిడిపి మద్దతుగా ప్రకటన చేయగా బీఆర్ఎస్ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేసి కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఎంపీ రాములు మరియు ఆయనకు కుమారుడు టికెట్ కోసమే బిజెపిలో చేరారు తప్ప వర్గీకరణ కోసం కాదని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. గతంలో కాకినాడలో బిజెపి చేసిన తీర్మానాన్ని కట్టుబడి లేదని అదేవిధంగా వర్గీకరణ అంశానికి కూడా బీజేపీ చిత్తశుద్ధితో కృషి చేయదని అన్నారు. హైదరాబాదులో నిర్వహించిన మోడీ సభకు బిజెపి నాయకులు సహకరించాలని రాజకీయ లబ్ధి కోసమే పాకులాడడం తప్ప ఎందుకు పార్లమెంటులో ఇల్లు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, బహదూర్ ,కావలి శ్రీను, మణెమ్మ, రామచందర్, లక్ష్మయ్య ,మహేందర్ ,తైలీ ,శ్రీను, మల్లేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ : ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ వైష్ణవ వైఖానస బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రంలోని, తెలంగాణ చౌరస్తా వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కొరకు మీరు చేస్తున్న యాగాలు, యజ్ఞాలు, సత్కార్యాలు లోకకళ్యాణం కోసమేనని, సమాజ హితం కోరి చేసే ఎలాంటి పుణ్య కార్యమైనా మనకు, సమాజానికి మేలు చేస్తాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఏర్పాటు కు సహకరిస్తానని, స్థలం కూడా ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగ్య నగర అర్చక సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచార్యులు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఆచార్య, రమణమూర్తి, మణి ఆనంద్ కుమార్, ముఖ్య సలహాదారులు నర్సింహా చార్యులు,అర్చక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాలంతో పయనించేవాడే కవి

- దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సంపాదకులు మణికొండ వేదకుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాలంతో పయనించేవాడే కవి అని, కాలానుగుణంగా వర్తమాన అంశాల్ని ఒడిసి పట్టుకుని కవిత్వం రాయడమే కవి యొక్క పని అని ప్రముఖ సామాజికవేత్త, దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సంపాదకులు మణికొండ వేదకుమార్,విశిష్ట అతిథి, ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి , ప్రధాన వక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు పేర్కొన్నారు. లుంబిని పాఠశాల, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించిన శ్రీ క్రోధినామ ఉగాది సంవత్సర ఉగాది కవిసమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్తమాన సమస్యలను ప్రపంచానికి చాటే విధంగా కవి ప్రయత్నిస్తాడని, ఆ ప్రయత్నంలోనే భాగంగానే సమాజ మార్పును కవి ఆహ్వానిస్తాడన్నారు. అలాగే పర్యావరణానికి అనుకూలంగా కవులు కవిత్వం రాయాలన్నారు. అప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు.మణికొండ వేద కుమార్ సంపాదకత్వంలో "బాలచెలిమి" పిల్లల మాసపత్రికను పిల్లలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కే లక్ష్మణ్ గౌడ్, ఆత్మీయ అతిథులు కోట్ల వెంకటేశ్వర రెడ్డి, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, కార్యక్రమ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, వనపట్ల సుబ్బయ్య ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | ఏప్రిల్ 08, 2024 | www.navatelangana.com

బీఎస్పీకి బోయిని కురుమన్న రాజీనామా

- మండల అధ్యక్షులు బురాన్
- కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడి..




నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ బీఎస్పీ కార్యదర్శిగా కొన సాగుతున్న మదనాపురం మండలం తిర్మలాయపల్లె బోయిని చిన్న కురుమన్న,మండల అధ్యక్షులుగా ఉన్నటువంటి బురాన్ ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు.ఆదివారం విలేకరులతో వారు మాట్లాడారు.ఎన్నో ఏండ్లుగా పార్టీలో కొనసాగుతూ అందరితో కలిసి చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు సూచించారు.అనివార్య కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు.తరువాత ఏ పార్టీలో చేరుతామనే అంశాలపై తమ అనుచరులతో కలిసి వివరిస్తామన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ మాజీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మసత్యం కుటుంబాన్ని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందిన వాకిట సత్యం తండ్రి వాకిట సవరన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. విషయాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యానిచ్చారు.జిఎంఆర్ వెంట మండల నాయకులు వెంకట్ నారాయణ,శరత్ రెడ్డి,భూమా కృష్ణ వర్ధన్ రెడ్డి,వడ్డే కృష్ణ,మహదేవన్ గౌడ్,రాజిరెడ్డి,గొల్ల శ్రీనివాసులు,సాయిబాబా,తిరుపతి రెడ్డి,రాములు గౌడ్, విజయ్,రాజు,యువకులు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా

- మంచి రోజులు వస్తాయని వెల్లడి..
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులకు అండగా నిలుస్తానని మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆపార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.అధికార దాహంతో ఎవరెన్ని పార్టీలు మారినా చివరికి అసలైన కార్యకర్తలకు పార్టీలో మంచి స్థానం లభిస్తుందని వెల్లడించారు.ధైర్యాన్ని కోల్పోకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ ఉండాలని,రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని పార్లమెంటుకిపంపేందుకు నిజాయితీగా పని చేయాలని వివరించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు రైతుల శ్రేయస్సు కోసం,ప్రజల అభివృద్ధి కోసం అధికార పార్టీ లోపాలను ఎత్తి చూపుతూ ముందుకు నడవాలని సూచించారు. మండలంలో పార్టీ శ్రేణులకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని బరోసనిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ రామ్ నారాయణ,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,నాయకులు అనిమొని మాసన్న యాదవ్,దేశీ వెంకటేష్,ఆవుల బాలకృష్ణ ,మనోజ్ కుమార్, గోపాల్, రాములు ,శ్రీనివాసులు, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా 'కాంగ్రెస్'

- కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మదనాపురం

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని దంతనూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య తెలిపారు. మదనపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు పూజలు చేపట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి పంటలను పండించిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పిస్తుందని సూచించారు.దళారులను ఆశ్రయించకుండా నేరుగా ధ్యాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని వెల్లడించారు.అదేవిదంగా ఆధార్ కార్డు,పాసు బుక్కు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను సంబంధిత అధికారులకు రైతులు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అదికారులు,రైతులు,యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇఫ్తార్ విందు



నవ తెలంగాణ - ఆత్మకూర్

అమరచింత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "జామియా" మసీదులో "ఇస్తారు విందు"ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధికార ప్రతినిధి పీసీసీ చైర్మన్ కల్లుగీతా సెల్ డిపార్ట్మెంట్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు. వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఎ" అమరచింత మండల అధ్యక్షులలు మహేందర్ రెడ్డి ,అమరచింత పట్టణ అధ్యక్షులుఅరుణ్ కుమార్, బీసీసెల్ మండల అధ్యక్షులుపోసి విష్ణు , ఎస్టీసెల్ హనుమంతు నాయక్, కాంగ్రెస్ నాయకులు విజయ్, వెంకటేశ్వరరెడ్డి,అమరచింత మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ తఫిక్ ,చిరంజీవి,మాజీ సైమత్ "ఆమీఫ్ ఖాన్ ,షేక్ అహ్మద్, అమరచింత మండలం నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలో అనారోగ్యంతో సౌడ వోని ఎల్లయ్య (50) అనారోగ్యంతో మరణించారు. వార్తను వనపర్తి మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి సమాచారం తెలుపగా వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సత్యశిల్లారెడ్డికి అందజేశారు. ఆయన వారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చి మన నాయకుడు మనకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న అయన తీరుస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.చనిపోయిన ఆయన కొడుకు సీనుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట గోపాలపేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న ,ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగేశేష యాదవ్ ,యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ ,మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య ,వార్డు నెంబర్ కేతపల్లి వెంకటయ్య, ఉప్పరి యాదగిరి, మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కుంకలి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు



నవ తెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి టౌన్ షాప్ అండ్ బజార్ వర్కర్స్ హమాలీ యూనియన్, తోపుడుబండ్ల కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాలు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి మార్చి 19న వినతిపత్రం సిఐటియు రాష్ట్ర కమిటీ అందజేసినదాని, ఆ కాపీని కరపత్రం గా ప్రింట్ చేసి విస్తృత ప్రచారం చేస్తామన్నారు. ముఖ్యమంత్రికి బహిరంగ లేఖను దానిపతులను విడుదల చేశారు . ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ లో ఉన్న ముఖ్యంశాలపై పుట్టా ఆంజ నేయులు వివరించారు. ప్రజా పాలనలో కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కి లేఖ అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చి వంద రోజులు అయిందన్నారు. రాష్ట్రంలో కార్మికులు ,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా నిర్లక్ష్యం చేయబోమని, చిత్తశుద్ధితో పరిస్కరిస్తామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సభలలోను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోను టీపీసీసీ అధ్యక్షులుగా తమరు ప్రకటించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి కార్మిక రంగ సమస్యలను పరిష్కారానికి పూనుకోవాలని సిఐటియు కోరుతున్నదన్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఉత్పత్తిని పెంచి సంపదను సృష్టిస్తున్న కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. వారి కష్టానికి అందుతున్న ప్రతిఫలాన్ని వాస్తవ దృష్టితో పరిశీలించాలన్నారు. పరిష్కారానికి తగిన చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో కార్మిక వర్గంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారాన్ని చూపాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వం అధినేతగా పిక్కి, చాంబర్ ఆఫ్ కామర్స్ వంటి యాజమాన్య సంఘాల సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారన్నారు. వారితో చర్చలు జరుపుతున్నారన్నారు. వ్యాపార వాణిజ్య సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తామని ప్రకటిస్తు న్నారన్నారు. పెట్టుబడుదారులకు రాయితీలు ఇస్తామని చెప్తున్నారన్నారు. కానీ శ్రామికుల జీవన ప్రమాణాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని ప్రకటించకపోవడం సమంజసం గా లేదన్నారు. 2024 జనవరి 29న 73 షెడ్యూల్ పరిశ్రమలకు కొత్త జీవోలు జారీ చేశారన్నారు. మరుసటి రోజే గజిట్ చేశారన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్కు గత ప్రభుత్వం ఇచ్చిన 18000 వేతనం ఇవ్వాలని, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కింది తరగతి కార్మికుడికి 178/- రూపాయలు రోజుకు ఉండాలని నెలకురూ .4642 /- లు ఇవ్వాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. కాబట్టి కార్పొరేట్ అనుకూల మతోన్మాద బీజేపీ ఓడించాలని , సిఐటియు పనిచేస్తున్నదని, ఇప్పటికైనా కార్మిక పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాలని సిఐటియు కోరుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, వనపర్తి టౌన్ షాప్ అండ్ బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శివ కార్యదర్శి రాములు, కోశాధికారి రాములు, నాయకులు గోవిందు, శాంతయ్య, తోపుడు బండ్ల కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు సాయిలు, కార్యదర్శి యాదగిరి, కోశాధికారి కే. కురుమూర్తి, నాయకులు రాములు ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నెగెటివ్ ఆలోచనలు వద్దు..

- ప్రముఖ సైకాలజిస్ట్ డా.లక్ష్మణ్



నవతెలంగాణ -ఆత్మకూరు

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఎం.వి.రామన్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన 10వ,9వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ లక్ష్మణ్ వచ్చి విద్యార్థులకు వారి యొక్క లక్ష్య సాధన గురించి పాజిటివ్ థింకింగ్ పై మోటివేషన్ ఇచ్చారు. తర్వాత 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ ప్రిన్సిపల్ ఆన్సి శ్రీధర్ గౌడ్ సైకాలజిస్ట్ లక్ష్మణ్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ముఖ్యంగా తెలుసుకోవాల్సినవి సక్సెస్, నిర్ణయం, సామాజిక స్పృహ,అని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సక్సెస్ కావాలంటే మంచి క్వాలిటీ ఆలోచనలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నిర్ణయం ప్రస్తుతం గతంలో తీసుకున్న నిర్ణయం ప్రస్తుత జీవితమని ప్రస్తుత తీసుకున్న



నిర్ణయాలే భవిష్యత్తు జీవితాన్ని నిర్ణయిస్తాయని ఆయన పేర్కొన్నారు. సరైన ఆలోచన, సరైన నిర్ణయం ఉన్నట్లయితే 50శాతం జీవితంలో విజయం సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి సెల్ఫ డిస్నే ఉండాలని ఆయన పేర్కొన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా ఒక మంచి సైకాలజిస్ట్ గా ఆయన పేర్కొన్నారు. చేసే వృత్తి ఏదైనా ఆ వృత్తిని గౌరవించాలని,వృత్తి అనేది వజ్రం లాంటిదని దానిని పదును పెట్టే కొద్ది మెరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణులు ఎన్వి రామన్ పాఠశాల చైర్మన్ శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సి శ్రీదర్ సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు నెగిటివ్ ఆలోచనా ధోరణిని పక్కన పెట్టి పాజిటివ్గా ఆలోచించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని శ్రద్ధగా చదువుకోవాలని వారు తెలియచేశారు. 10వ.తరగతి విద్యార్థులకు ఎర్పాటు వీడ్కోలు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి.

మా సమస్యను పరిష్కరించాలి

- పార్ట్ టైం స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లసమస్యను పరిష్కరించాలని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పానుగంటి నాగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తమ సమస్యలను వివరిస్తూ 30 ,40 సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్లుగా పనిచేస్తున్నామని గత ప్రభుత్వాలు మా సమస్యను పరిష్కరిస్తామని చెప్పి మాట మార్చారని మీరైనా మా కష్టాని గుర్తించి మాకు న్యాయం చేయాలని ఆయనను కోరారు ముఖ్యమంత్రి స్పందించి ఎన్నికల అయిన తర్వాత మీకు కూడా జీతాలు పెంచి పర్మనెంట్ చేస్తామని ఆయన భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి పంచే కనకయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పి రాజేశ్వరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంజా కనకయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి రఫీక్ ఎండి మంజురాలి, జిల్లా అధ్యక్షులు చిన్న రాయుడు తదితరులు ఉన్నారు.

మాజీ అడ్వకేట్ జనరల్ ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ ఆత్మకూరు



తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి అమరచింత పట్టణం లోని వారి స్వగృహమునందు ముస్లిం సోదర సోదరీమణులకు "రంజాన్" శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తారు విందు కార్యక్రమాలు నిర్వహించారు. పత్యేక ఆహ్వానితులు "డా చల్ల వంశీచంద్ రెడ్డి ,మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి పీసీసీ చైర్మన్ కల్లుగీతా డిపార్ట్మెంట్ కే. నాగరాజు గౌడ్. బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పి విష్ణు వర్ధన్ రెడ్డి,పీసీసీ క్యాంపెనింగ్ కమిటీ జైంట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ,మక్తల్ నియోజకవర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్" రవికుమార్, మక్తల్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు , మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు "తులసి రాజు యాదవ్ , వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి"అయూబ్ ఖాన్ , అమరచింత మండల అధ్యక్షులు" మహేందర్ రెడ్డి ,అమరచింత పట్టణ అధ్యక్షులు"అరుణ్ కుమార్ ,మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ,నర్వ మండల అధ్యక్షులు"చెన్నయ్య సాగర్ " నర్వ పట్టణ అధ్యక్షులు" వెంకటేశ్వర రెడ్డి ,నర్వ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల నీరజ్ , అమరచింత యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యాం కుమార్ ,ఆత్మకూరు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుమ్మరి రాజు, మక్తల్ మండలం అధ్యక్షులు"గణేష్ " మక్తల్ పట్టణ అధ్యక్షులు" రవి, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరచింత పట్టణ నాయకులు ముస్లిం సోదరులు నాయకులు పాల్గొన్నారు.

మక్తల్ గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా

- మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి



నవతెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ ఎవరి సొత్తు కాదు.. మక్తల్గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా అని మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి శ్రీ వంశీ చంద్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గం అమరచింత పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మక్తల్ ఎవరి సొత్తు కాదు మక్తల్ గడ్డ కాంగ్రెస్ కు అడ్డా ఇలాంటి అడ్డాలో మన పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన వంశీకు మన నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్,ఫౌండర్ బాలకృష్ణా రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, రవికుమార్ యాదవ్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, అయుబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,విఘ్నేష్ రెడ్డి, చెన్నయ్య సాగర్,గణేష్ ఆనంద్ గౌడ్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఏ రవికుమార్, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి,తులసి రాజ్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పవిత్రతకు మారుపేరు రంజాన్..

- కష్ట సుఖాలను తెలిపే పర్వదినం..
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.




నవ తెలంగాణ - ఊరుకొండ

ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పవిత్రంగా ఉంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల రంజాన్ మాసం కష్టసుఖాలను గుర్తుచేసే పవిత్ర పర్వదినంగా.. పవిత్రతకు మారుపేరైన రంజాన్ పండుగను జరుపుకుంటారని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మజీద్ అభివృద్ధికి అనిల్ రెడ్డి 10వేల ఆర్థిక సాయం..

ఇఫ్తార్ విందులో భాగంగా ఉరుకొండ మజీద్ అభివృద్ధి కోసం గ్రామ ముస్లిం సోదరుల కోరిక మేరకు జకినాలపల్లి మాజీ సర్పంచ్, యువకిశోరం డైనమిక్ లీడర్ తక్షణమే స్పందించి 10వేల ఆర్థిక సాయం ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఊరుకొండ ముస్లిం సోదరులు తలసాని అనిల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి, ముఖ్య నాయకులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, ఎండి ఆరిఫ్, రఫిక్, సమ్మీ, మల్లేష్, చంద్రయ్య, రామ్ గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బంగారయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,, ఉన్నారు.

బాలురకు దుస్తుల పంపిణీ



నాగర్ కర్నూల్ రూరల్ : నాగర్ కర్నూలు జిల్లాలోని జ్ఞాన సరస్వతి దేవాలయ ప్రాంగణంలోని జ్ఞానేశ్వర అరక్షిత బాలుర ఆశ్రమంలో ఆదివారం కంచర్ల ఆనంద్, విక్రాంత్ ల పుట్టినరోజు వేడుక జరిగింది.ఉగాది పర్వదినం సందర్భంగా అరక్షిత బాలలకు సాంప్రదాయ దుస్తులను జ్ఞాన వికాస భారతి సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేటకు చెందిన కంచర్ల ఆనంద్, విక్రంత్ లు మరో 15మంది అనాథ బాలలకు సంప్రదాయ దుస్తుల పంపిణీ చేశార ని, సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలుగు పండుగలను సాంప్రదాయ దుస్తులలో చేసుకోవడం ప్రారంభించాలని సూచించారు. జన్మదిన,వివాహ వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుపుకోవాలన్నారు. ,అరక్షితలకు సామాజిక సేవ దృక్పథం విషయంలో కంచర్ల ఆనంద్ సేవను కొనియాడారు. ఈకార్యక్రమంలో జ్ఞాన వికాస భారతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి,అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సోమ ప్రగతి గౌడ్,ప్రధాన కార్యదర్శి సుధారాణి, ప్రచార కార్యదర్శి సురేందర్, జ్ఞానేశ్వర్ ఆశ్రమ ట్రస్టు కన్వీనర్ ఆకారపు విశ్వనాథం, ఆశ్రమ నిర్వాహకులు దొడ్ల నారాయణరెడ్డి, జ్ఞాన వికాసభారతి సభ్యులు,ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపడుతుంది

- బొడ్డుపల్లి చరణ్ విశ్వకర్మ

నవతెలంగాణ- అచ్చంపేట



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని 2024 రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అచ్చంపేట యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అన్నారు. తుక్కు గూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర సమావేశం విజయవంతం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తి గా పతనమైనదని బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పోటీ ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నాడని ఆయన పాలనలో అధిక పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ అవుతారని చరణ్ విశ్వకర్మ అన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కందనూలు

చదువుపై ఆసక్తి ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.40వేల ఆర్థిక సహాయం పులి భాగ్యలక్ష్మికి రూ.15వేలు, బీటెక్ విద్యార్థి బొమ్మ ఉదయ్ కుమార్‌కు రూ.10వేలు, ఎండి.సమీర్ రూ.5వేలు పాలిటెక్నిక్ విద్యార్థి జెడ్పిహెచ్ఎస్ వడ్డేమాన్ విద్యార్థులకు రూ.10వేలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లాస్‌మెంట్ క్లబ్ విద్యాపరంగా చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్లాస్‌మెంట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్‌ని, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ ఆఫీసర్ కురుమయ్య, సహాయ మందుకుంటున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు దాతలు వాస ధనంజయ వాసా వసంత, లీల, క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు రాజయ్య పరమేశ్వర్, కందూరు లక్ష్మణ స్వామి, సంబు శ్రీను, బాలరాజ్, శ్రీదర్, వాస లక్ష్మి, వంశీ, మధుకర్, ప్రణవి, భరణి, సంజీవ గౌడ్, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా మాస్టర్ రవికుమార్



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన తైక్వాండో మాస్టర్ ఎ.రవికుమార్‌ను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా ఎన్నికయ్యారు హైదరాబాద్ నాచారం పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఇండియా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో తెలంగాణ తైక్వాండో ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాస్టర్ రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాస్టర్ రవికుమార్‌ను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్ వారు అభినందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీను, జిల్లా ట్రెజరర్ మాస్టర్ స్వాతి, జిల్లా కోచ్‌లు, కార్యవర్గ సభ్యులు మాస్టర్ రవికుమార్‌ని అభినందించారు.

పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం..!



నవతెలంగాణ -అచ్చంపేట

పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన అచ్చంపేట మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం బల్మూరు మండలం గోదల గ్రామానికి చెందిన సుభాష్‌కు అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయితో రెండేళ్ల క్రితం పెళ్లి జరిగింది. ఇద్దరు మధ్య కలహాలు రావడంతో భార్య సంసారానికి రావడం లేదు. ప్రస్తుతం రంగాపూర్‌లోనే ఉంటుంది. సుభాష్ ఆదివారం రంగాపూర్‌కు వచ్చాడు. ఆ సమయంలో ఇంటిదగ్గర భార్య కుటుంబ సభ్యులు లేకున్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు. తీవ్ర గాయాలైన అతన్ని 108లో అచ్చంపేట ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఆత్మహత్యయత్నానికి పూర్తి కారణాలు తెలియవలసి ఉంది.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

వంగూరు : మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు నీటి సౌకర్యం లేకపోవడంతో దప్పికతో అల్లా డుతున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరు చివరలో కార్యాలయాలు ఉండడం ఊర్లోకి వెళ్లాలంటే వచ్చిన వారికి వాహన సౌకర్యం లేకపోవడంతో వచ్చిన ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కానీ ఎంపీడీవో కార్యాలయంలో కానీ చలివేంద్రాలు ఏర్పాటు చేసి వచ్చిన ప్రజలకు నీటి సౌకర్యం కల్పించి దాహం తీర్చాలని పలువురు కోరుతున్నారు. గతంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని శ్రీనివాస్ ముందుకు వచ్చి తన తండ్రి జ్ఞాపకార్థంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఈ సంవత్సరం ఎవరూ ముందుకు రాకపోవడంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయలేక పోయారు. ఇప్పటికైనా మండల అధికారులు తాహసిల్దార్, ఎంపీడీవో చొరవ తీసుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చాలని పలువురు కోరారు.

గ్రామాభివృద్ధి నా ప్రథమ లక్ష్యం : ఎంపీటీసీ



ఊరుకొండ : తన వంతు సహాయ సహకారాలు అందించి రాంరెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ప్రథమ లక్ష్యమని ఎంపీటీసీ కలిమిచెర్ల గోపా ల్ గుప్త అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి శ్రీ అభయ ఆంజ నేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో సీసీ, బెడ్ నిర్మాణ పనులను ఎంపీటీసీ కలిమిచెర్ల గోపాల్ గుప్త ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంక టేష్, బందెల సుజీవన్ రెడ్డి, జి.లింగప్ప, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ జంగయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కందనూలు/బిజినేపల్లి : దొండి లక్ష్మీనారాయణ రచించిన 'భారత రాజ్యాంగం-ఒక విశ్లేషణ' అనే పుస్తకం పూలే, అంబేద్కర్ అధ్యయన వేదిక, సమతా కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జై భీమ్ దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ ఆవిష్కరించారు. పుస్తక రచయిత దొండి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొం దుపరిచిన సామ్యవాదం ఇప్పటికీ నెరవేరలేదని దానికి న్యాయం చేయాలంటే ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో గుడిపల్లి నిరంజన్, వార్డెన్ చెన్నయ్య, పెద్దన్న, డీటీయూ జిల్లా కన్వీనర్ కొంగరి జానయ్య, చంద్ర సిద్ధార్థ, పరుశురాం, విష్ణుమూర్తి, బంగారయ్య, రామచందర్, కాశీదాస్, విజయకాంత్, పెబ్బేటి మల్లికార్జున్, బీసీటీఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్, చందర్, వెంకటయ్య పచ్చిపాల సుబ్బయ్య, లక్ష్మణ్ నాయక్, కాజా, కాశన్న, భాస్కర్, శ్రావణ్, శివ, పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ నెల ఉపవాసాలలో భాగంగా ఆదివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఒక నెల రోజు పాటు అతి పవిత్రంగా ఉపవాసం చేసే ఈనెల ఎంతో పవిత్రమైనదని ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీపీని సర్పంచులను ఎంపీటీసీని ముస్లిం సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యదవ్, ఎంపీటీసీలు రవికుమార్, శశికళ శివశంకర్, సర్పంచులు సత్యం, పగడాల చిన్నయ్య, రామ్ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు, మేకల చంద్రయ్య, రాంప్రసాద్, మల్లేష్ యాదవ్, ఎదురపల్లి కాశన్న, బీరం శ్రీనివాస్ రెడ్డి, బాలింగాచారి, నవీన్, ముస్లిం సోదరులు సుల్తాన్, రసూల్, హుస్సేన్, ఖాజా, ఫరీద్, నిరంజన్, సలీం పాల్గొన్నారు.

విచ్చలవిడిగా నాటు సారా ప్యాకెట్ల తయారీ

- గ్రామాలలో గుప్పుమంటున్న గుడుంబా
- కంటితుడుపు చర్యలతో చేతులు దులుపుకుంటున్న ఎక్సైజ్ శాఖ



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో విచ్చలవిడిగా నాటుసారా ప్యాకెట్ల తయారీ కొనసాగుతుంది. నాటుసారా విక్రయాలను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు కంటి తుడుపు చర్యలతో చేతులు తెలుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో గ్రామాలలో గుడుంబా అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. కల్వకుర్తి, వెల్దండ, ఊరుకొండ, వంగూరు మండలాలలోని పలు గిరిజన తండాలలో కొంతమంది వ్యక్తులు నాటుసారా కాచి ప్యాకెట్లలో నింపి గ్రామాలకు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఏ గ్రామంలో చూసినా నాటుసారా ప్యాకెట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం ధరలు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో మద్యం బాబులు ఈ మధ్య కాలంలో నాటుసారా వైపు మొగ్గు చూస్తున్నారు. ఒక్కో ప్యాకెట్ 20 నుంచి 30 రూపాయలు విక్రయి స్తుండడంతో మందుబాబులు సారాతో సరిపెట్టుకుంటున్నారు. పలు తండాలలో నాటుసారా తయారీ కేంద్రాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తుందన్న విమర్శలు పెట్టమవుతున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు సారా వ్యాపారుల వద్ద నెలనెలా మామూలు తీసుకొని సారా తయారీతో పాటు సారా అమ్మకాలను ప్రోత్సహించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే వ్యాపారులు ఇదేచగా సారా తయారీతో పాటు ప్యాకెట్ల అమ్మకాలను జోరుగా ఈ నేపథ్యంలోనే వ్యాపారులు ఇదేచగా సారా తయారీతో పాటు ప్యాకెట్ల అమ్మకాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఉరుకొండ మండలంలోని పలు తండాలలో ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించగా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. గతంలో ఊరుకొండ మండలంలోని రెడ్యా తండాలో నాటుసారా ప్యాకెట్లను ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసినప్పటికీ మళ్లీ యధావిధిగా అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం. శనివారం నాడు వెల్దండ మండలం రాఘాయిపల్లిలో పోలీసులతో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించగా 1200 లీటర్ల బెల్లం పానకంతో పాటు 30 లీటర్ల నాటుసారా పట్టుబడింది.

నాటుసారా అమ్మకాల పై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తే తప్ప సార అమ్మకాలను అరికట్టలేమని అభిప్రాయం పలువు రు వ్యక్తం చేస్తున్నారు. తూతు మంత్రంగా దాడులు చేసి చేతు లు దులుపుకుంటే సరిపోదని ప్రతి గ్రామంలో సారా అమ్మ కం ధరలపై నిఘా ఏర్పాటు చేసి వరుస దాడులు నిర్వహిం చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం అవుతుంది. కల్వకుర్తి సర్కిల్ పరిధిలో గతంలో ఉన్న అధికా రులు మారినప్పటికీ సారా అమ్మకాలు మాత్రం తగ్గడం లేదనే అభిప్రాయం అర్ధ మవుతుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి నాటుసారా అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని పలువురు కోరుతున్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె 'దించాలి'



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో హాల్లో సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ పాల్గొని ప్రసంగించారు. దేశంలో గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు కూడా పేద ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండను అమలు చేస్తూ దేశంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నది. మణిపూర్ మారణ హోమంపై ఇప్పటివరకు స్పందించని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను నడపడానికి చేతకాక ప్రైవేటు వ్యక్తులైనటువంటి అంబానీ, ఆదానీలకు ఒక్కొక్కటిగా అప్పచెప్తూ, స్వాతంత్ర కాలం నుండి నేటి వరకు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పాలనకు దాసోహమైన నరేంద్ర మోడీ ఇప్పటికే దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ మూడోసారి కూడా అధికారంలోకి నేనే వస్తానని ప్రగల్భాలు పలుకుతూ ఆయనకు వ్యతిరేకంగా ఉన్నటువంటి పార్టీలను, ఈడీ, సీబీఐ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు చేస్తూ ఆ దాడులకు గురైన వ్యక్తులు బీజేపీలో చేరితే వారిపై దాడులు ఆపేసి చేరని వ్యక్తులను జైలుకు పంపుతున్నటువంటి వాస్తవాలను మనం చూస్తూనే ఉన్నామన్నారు. కిల్లె గోపాల్ మాట్లాడుతూ ఎవరైనా ఎలక్షన్ టైంలో చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడుగుతారు. కానీ నరేంద్ర మోడీ మాత్రం వ్యక్తిగత విషయాలైనటువంటి కులం, మతాన్ని అడ్డు పెట్టుకొని దేవుళ్ళ పేరు చెబుతూ ఓట్లు అడగడం నేడు మనం చూస్తూనే ఉన్నాం. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే బీజేపీ నేతలు చెప్పటం చాలా విడ్డూరం, ఇలాంటి మతోన్మాద, ప్రజా వ్యతిరేక బీజేపీని తిరిగి అధికారంలోకి రాకుండా ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రగతిశీల పార్టీలు ఏకమై మళ్ళీ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జీ, కే.కేశవులు గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, ఆర్.శ్రీనువాసులు, అంజనేయులు, ఈర్ల చంద్రమౌళి, కృష్ణాజి, లక్ష్మీపతి, శివశంకర్, బుల్లెద్దుల శ్రీను, వి.రవీందర్, రామయ్య, అశోక్, ప్రేమ్ కుమార్, కాశన్న, సీపీఐ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కందనూలు

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎండి.సయ్యద్ ఉపాధ్యక్షులుగా కార్తీక్, రాజేష్, లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.తారాసింగ్ నాయక్ సహాయ కార్యదర్శులుగా తరుణ్, తేజ, సమీర్, కమిటీ సభ్యులుగా 22 మంది సభ్యులతో నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.తారా సింగ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మహాసభలో విద్యారంగ సమస్యలపై సమరసిర పోరాటాల నిర్వహించాలని అనేక అంశాలపైన చర్చించి తీర్మానించారు. బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి వ్యతిరేకంగా నూతన వివిధ విధానాన్ని తీసుకొచ్చిందని దాన్ని తక్షణమే రద్దు చేయాలని తీర్మానించారు. జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్లో శిథిలా వ్యవస్థలో ఉన్న వాటికి సొంత భవనాలు నిర్మించాలి. గురుకులలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలను నాలుగు నియోజకవర్గ సెంటర్లో ఏర్పాటు చేయాలి. అచ్చంపేట ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. గిరిజన ఆశ్రమ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి. వాటి అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. జిల్లాలో విద్యాసంస్థల్లో కాళీ పోస్టుల ను భర్తీ చేయాలని అనేక తీర్మానాలను చేశారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన విద్యార్థుల ను సంఘటితపరిచి సమరసిర పోరాటాల నిర్వహి స్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, నాయకుడు కార్తీక్, రాజేష్, లలిత, తేజ, సమీర్, తరుణ్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్సై

కల్వకుర్తి : కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తాండ్ర గేటు సమీపంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు ఆదివారం బారికెడ్లు ఏర్పాటు చేశారు. గేటు సమీపంలో తరచు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీఐ నాగార్జున ఆదేశాల మేరకు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలను పాటిస్తే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

రోడ్లకు మరమ్మత్తు



పెంట్లవెల్లి : మండలం నుండి కొండూరుకు వెళ్ళే దారి గుంతలుగా మారి శిథిలావస్థకు చేరింది. కొండూరు నుండి పెంట్లవెల్లికి ప్రయాణించే ప్రయాణికులకు ఈ రోడ్డు చాలా ఇబ్బందికరంగా మారి, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ గుంతల కారణంగా ప్రమాదాలు చేసుకుంటు న్నాయని కొండూరు గ్రామ ప్రజలు పెంట్లవెల్లి స్థానిక ఎస్సై రామన్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో ఎస్సై, తమ సిబ్బంది తక్షణమే చర్యలు చేపట్టి ట్రాక్టర్లతో మట్టిని కొట్టించి ఉన్నటువంటి ఆ గుంతలను జేసీబీ సహాయంతో మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని, తాము వీలైనంతవరకు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నెరగాలు అత్యధిక సంఖ్యలో మోసాలకు పాల్పడుతున్నారని, మీకు ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి అకౌంట్ నెంబర్ గాని ఓటీపీలు గాని అడిగితే వారికి ఎటువంటి సమాచారం ఇవ్వద్దని, తక్షణమే పోలీసులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజేందర్ గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

ఆలేరు ఎమ్మెల్యే ఘన సన్మానం

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదివారం వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బీర్ల ఐలయ్యను భూపతి రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సంజీవ్ యాదవ్, జక్కుల జంగయ్య యాదవ్‌లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎన్నారై కిషోర్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో గులాబీ జెండా ఎగరాలి..!

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్‌లో గులాబీ జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్ని గ్రామాల మండలాలలోని యువజన నాయకుల, కార్యకర్తల సోషల్ మీడియా సభ్యులకు, రాబోవు పార్లమెంటు ఎలక్షన్లలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సమావేశం ఏర్పర్చి, దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని, బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తీసుకునే తప్పుడు నిర్ణయాలను ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. రేపు ఎన్నికై పార్లమెంటులో బల్లలు గుద్దేవాళ్లు కావాలా..? ప్రశ్నించే వాళ్ళు కావాలా..? ఒకసారి ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో భాగమై గురుకుల విద్యార్థులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా నెరవేర్చిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మన నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో యువకులందరూ కష్టపడి పని చేస్తే, అలాగే సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాలతో చేస్తున్న మోసాలను ఎండగట్టి ప్రజలకు వివరిస్తే, కచ్చితంగా మన నాగర్‌కర్నూల్‌లో గెలిచేది, ఎగిరేది బీఆర్ఎస్ పార్టీ జెండా మాత్రమేనని పేర్కొన్నారు. ఈరోజు కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని టైంకు కరెంటు, సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో గిట్టుబాటు ధరలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు దీనిని గమనించాలన్నారు. రేపు ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర ప్రజలు వారి జీవితాల్లో ఇలాంటి మార్పులు వస్తాయని వాళ్ళు అనుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఊపు తగ్గింది. అరచేతిలో వైకుంఠం చూపించి 100 రోజుల్లో హామీలను అమలు చేయలేక చతికిల పడ్డారు. ఎన్నికల కోడ్ను అడ్డం పెట్టుకుంటున్నారు. పార్లమెంట్లో ధైర్యంగా ప్రశ్నించే గొంతుక కావాలంటే బారాస అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం కాదని, చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల, గ్రామాల పార్టీ యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



సంచార జాతుల వృద్ధులకు రెడ్ క్రాస్ వైద్య సేవలు

నవ తెలంగాణ-కందనూలు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనకాల ప్రాంతంలో ఉన్న సంచార జాతుల వృద్ధులకు సంచార వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ సంచార జాతుల వృద్ధులకు నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని, ఈ క్యాంపులో వృద్ధులకు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల వారందరికీ మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం సంచార జాతుల వృద్ధులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీధర్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, అనురాధ, వాలంటీర్ మేఘ వర్షిణి తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ మాసం పవిత్రమైనది

- భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా షబ్ ఏ ఖదర్

నవతెలంగాణ-కందనూలు

రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని మౌలానా మహమ్మద్ రెహమాన్ అన్సారి ఖాదిరి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని



జామియా మస్జిద్ నిర్వహించిన షబ్ ఏ ఖదర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక బోధన చేశారు. అల్లా ముస్లింలకు స్వర్గలోక ప్రాప్తి కలిగే విధంగా ఈ నెలలో ఆధ్యాత్మిక చింతనతో మెలిగితే మానవునికి అంతటి సువర్ణ అవకాశాన్ని కల్పిస్తానని ఖురాన్‌లో చెప్పడం జరిగిందన్నారు. ఇంతటి పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లా చెప్పిన విధంగా నడుచుకున్నవారు దేవుడికి దగ్గర అవుతారని, తద్వారా స్వర్గలోకం ప్రాప్తిస్తుందన్నారు. భూమిపై ఉన్నంత కాలం ఏ లోటు రాకుండా సమాజంలో మీ బాగోగులు చూసుకుంటానని అల్లా ఖురాన్‌లో చెబుతున్నాడన్నారు. నిష్టతో రోజా, జకాత్, ఫిత్రా, నమాజ్ నిబంధనలు పాటిస్తే అల్లా అనుగ్రహం భక్తులపై ఉంటుందన్నారు. ఈ నెలలో పేదలకు దాన ధర్మాలు చేయడం అన్నదానం చేయడం కచ్చితంగా అమలు చేస్తూ ఈ మాసం యొక్క పవిత్రతను పొందాలని ఆయన సూచించారు. తమ వద్ద ఉన్న బంగారం, స్థిరాస్తులపై ఖురాన్‌లో చూపిన విధంగా జకాత్ ద్వారా పేదలకు దాన ధర్మాలు చేయాలని ఆయన సూచించారు. షబ్ ఏ ఖదర్ రోజు రాత్రి చేసే నమాజ్ ఇతర ధార్మిక కార్యక్రమాలతో అల్లా అనుగ్రహం పొందుతారన్నారు. ఈ రాత్రికి అల్లా తమ దూతలను భూమిపైకి పంపుతాడని తాను మొదటి ఆకాశంలో భక్తుల విన్నపాలను వినడానికి సమీపంగా వస్తాడని ఆయన వివరించారు. ఈ రాత్రికి భక్తులు కోరిన కోరికలు తీర్చడానికి అల్లా ముందుకు వస్తాడన్నారు. ఇలాంటి పవిత్రమైన రోజు భక్తితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ బాధ్యులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళపై చెప్పులతో దాడి

- గేటు తన్ని విరగ్గొట్టి, ఇంట్లోని మహిళపై దౌర్జన్యం..?
- కులం పేరుతో దూషణలు
- చంపుతామని బెదిరింపులు
- ప్రాణ రక్షణకై పోలీసుల వేడుకలు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో నివాసముంటున్న అడ్వకేట్ పెరికె ప్రతాప్ రాయ్ ఇంటిపై, తన పెద్ద భార్య కుమారుడు పెరికె విక్రమ్ రాయ్, ఇతని భార్య చిన్న కూతురు, పెరికె వినీత్, ఇతని భార్య అలాగే కావ్య అలియాస్ టీనా అనే వీరంతా, తన ఇంటి గేటును తన్ని విరగొట్టి, ఇంట్లోకి చొరబడి, చిన్న భార్య కవితను చంపుతామని బెదిరిస్తూ దౌర్జన్యం చేసినట్లు పేర్కొన్నారు. పెద్ద భార్య తన కుమారుడితో కలిసి వేరుగా ఉంటున్నారు. తన పూర్వీకుల ద్వారా చెందాల్సిన ఇల్లు, భూమి బాగా పంపిణీ విషయంపై కోర్టులో కేసు పెట్టబడింది. దీనిలో భాగంగా మొదటి భార్య కుమారుడు విక్రమ్ రాయ్ నుండి ఎన్నో ఇబ్బందులకు, గొడవలకు గురికావాల్సి వచ్చింది. ఆస్తి తగాధపై కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉంది. ఇది ఇలా ఉండగా మార్చి 29(ఈస్టర్ పండుగ రోజు) పైన పేర్కొన్న వ్యక్తులు, మేనకోడలు వరుస గల కావ్య తన చిన్న భార్య కవితను పలుమార్లు కులం పేరుతో దూషిస్తూ, అసభ్యకరమైన మాటలతో దుర్భాషలాడుతూ, ఇంట్లోని వస్తువులను కింద పడవేస్తూ చిందర వందర చేశారు. రెండు పెళ్లిళ్ల చేసుకున్న తన పెద్ద భార్య కుమారుడు విక్రమ్ రాయ్, తన పెళ్లి పత్రికలలో తండ్రి పేరును ముద్రించ చేయలేదు. కరోనా పాండమిక్ సమయంలో తాను మతిభ్రమించి చావు బతుకుల్లో ఉన్నట్లు విషయం తెలియపరిస్తే, చస్తే చస్తాడు మీరే బొంద పెట్టుకోండని సమాధానం ఇచ్చాడనీ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమాజానికి, బంధువులకు తన తండ్రి పేరునే చెప్పుకోలేని వాడు ఈరోజు ఆస్తి ఎలా అడుగుతాడని పత్రిక ముఖంగా ప్రశ్నించాడు. వీరికి పరోక్షంగా సహకరిస్తూ, ఈ దౌర్జన్యం, దాడి చేయించడంలో మొత్తానికి కుట్రదారుడు న్యాయవాది పెరికె బాబు పియర్స్ అని, వారి బుద్ధులు, విధానాలు మార్చుకోకపోతే చట్టపర మైన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, అట్రాసిటీ కేసు కూడా పెట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.





'మతోన్మాద బీజేపీని ఓడించండి'

నవతెలంగాణ- అలంపూర్

మహనీయుల స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడించాలని కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈదన్న, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం అల్లంపూర్ పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో రైతు సంఘం, ప్రజానాట్య మండలి, కేవీపీఎస్ సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ల జయంతులను జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతుల సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని, పూలే అంబేద్కర్ జన జాతర సదస్సులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, బీసీ కుల గణన, సామాజిక న్యాయం కోసం వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద రాజకీయ బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించాలని కోరారు. ప్రజల మధ్య మత వైశాల్యాలు పెంచి పోషించి ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి పౌర సవరణ చట్టం అమలు చేస్తుందని విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలగొట్టడం బెదిరించడం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారన్నారు. పూలే అంబేద్కర్ లాంటి మహనీయులు అందించిన స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో లౌకిక వాదులను గెలిపించి, మతోన్మాదులను ఓడించాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు నరసింహ, రహీం పాల్గొన్నారు.

తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీస్ అధినేత ధరూర్ మండలానికి చెందిన బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు ఆదివారం ఉదయం తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుపతి వెంకన్న సన్నిధిలో మొక్కులు తీర్చుకున్నారు. రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు.

నూతన షెడ్ ప్రారంభం



నవ తెలంగాణ-గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న చర్చ్ దగ్గర నూతన షెడ్ ప్రారంభోసానికి ముఖ్యఅతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జి.వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమానికి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి కచ్చితంగా సహకరిస్తానన్నారు. ఆయనతోపాటు బాపనయ్య, రాగప్పయ్య, కామరి ఆచారి, వీరేష్, కురువ తిరుమలేష్, బ్రదర్స్ చింతలకుంట పురేందర్ రెడ్డి, గట్టు మండల మైనార్టీ అధ్యక్షులు అలీ, రైతు సమన్వయ కమిటీ డాక్టర్ సురేష్, అయ్యా రూపం ఆర్టిస్ట్ తాయన్న పాల్గొన్నారు. అంతకుముందు చర్చి సంఘ పెద్దల ఆధ్వర్యంలో సన్మానించారు.

మద్యం పట్టివేత



నవ తెలంగాణ-గట్టు

కర్ణాటక రాష్ట్రానికి బోయ రంగన్న కర్ణాటక మందును తన ఆటోలో తరలిస్తున్నారని సమాచారం రాగా గట్టు ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో వెళ్లి బలిగెర చెక్‌పోస్ట్ వద్ద ఆటోను ఆపి తనిఖీ చేయగా, అందులో 129.6 లీటర్ల మద్యం లభించింది. తరువాత అట్టి కాటన్ బాక్స్‌లను పరిశీలించి చూడగా అది కర్ణాటకకు చెందిన మద్యమని తెలిసి ఆటోను, అట్టి వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

కుచినెర్లలో బండ్ల గిరక పోటీలు





నవ తెలంగాణ-ధరూరు

జిల్లాలోని కేతుగడ్డి మండలంలో మంగళవారం ఉగాది పాడెం పండుగ పురస్కరించుకొని కుచినెర్ల అంజనేయస్వామి హనుమప్ప గంజికుంట శివారి ఉత్సవం సందర్భంగా రెండు బండ్ల గిరిక పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలకు దాతలు బహుమతులు ప్రధాన ప్రకటించారు. అదేవిధంగా మంగళవారం ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుంది. మొదటి బహుమతి రూ.12వేలు ధాత-కుచినెర్ల తలారి శివప్ప, రెండో బహుమతి రూ.8వేలు ధాత నందిన్నె తోలు తిమ్మయ్య, మూడో బహుమతి రూ.6వేలు ధాత కుచినెర్ల మంతు, నాలుగో బహుమతి రూ.4వేలు ధాత కుచినెర్ల తలారి మారి. సమయం 5నిమిషాలు. రూ.500 ఎంట్రీ ఫీజు. కమెండు జత లేదు. అన్నదానం కార్యక్రమం వుంటుంది. సంప్రదించడానికి ఫోన్ నెంబర్లను 9620110638, 7815976183, 9505597718 కుచినెర్ల గ్రామస్తులు తెలిపారు.

ఎండోమెంట్ ఆఫీసర్‌కు సన్మానం

నవతెలంగాణ- ధన్వాడ



ధన్వాడ వాసి అయిన వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి దేవాలయం దగ్గర దర్శనం కోసం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు హోదాలో వెళ్లినందుకు, దేవాలయం దగ్గర ఉన్న ఎండోమెంట్ ఆఫీసర్ దగ్గర రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి గారు అధికారితో మాట్లాడి వీఐపీ దర్శనం చేయించి, శాలువాతో సన్మానించి, ప్రసాదం అందజేశారు.

ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు



నవతెలంగాణ-మక్తల్

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మక్తల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన జక్లేర్, గుడిగండ్ల గ్రామాలలో ఆదివారం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే (ఐటీబీపీ) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై 2 ఆచారి మాట్లాడుతూ పార్లమెంటు లోక్‌సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి.బలరాం, కేంద్ర సాయుధ బలగాలు, సర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రణధీవే స్ఫూర్తితో కార్మిక వర్గ ఐక్య పోరాటాలు

- సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణధీవే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వీవీ.నర్సింహా పిలుపునిచ్చారు. బీటీ రణధీవే వర్ధంతి సందర్భంగా స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ పితామహుడు బీటీ రణధీవే కార్మికులను సంఘటిత పరిచి వారి హక్కుల కోసం పోరాటాలు చేశారన్నారు. సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంఘటిత పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. కార్మిక వర్గాన్ని ఏకతాటి పైకి తెచ్చిన మహనీయుడని కొనియాడారు. టెక్స్‌టైల్, రైల్వే, ఫ్యాక్టరీలు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులను సంఘటితపరిచి కనీస వేతనాల, పని గంటల కోసం పోరాడారన్నారు. పని ప్రదేశాలలో కార్మికులకు కల్పించవలసిన కనీస సౌకర్యాల గురించి యజమానుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఒత్తిడి తెచ్చి చివరి వరకు కార్మికుల పక్షపాతిగా ఉన్నారన్నారు విస్తృతమైన కార్మికవర్గ ఉద్యమాలు నడుస్తున్న సందర్భంగా, పెట్టుబడిదారులు కార్మికుల మధ్య పెట్టే చిచ్చును కార్మిక లోకానికి తెలియజేసి వారి ఐక్యత కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు కార్మికులు ఎవరైనా సరే సంఘంలో ఉండి తమ హక్కుల కోసం,కష్టానికి తగిన ప్రతిఫలం కోసం, సంపదలో న్యాయబద్ధమైన వాటా కోసం ఎటువంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని లక్ష్యసాధన వైపు నడిపించే వారని అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోగలరని, అందుకే పెట్టుబడుదారులు కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉండనీయకుండా వారి మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు నాడు బిటి రణదీవే ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని చేసిన పోరాటాలు త్యాగాల పలితంగా కనీస వేతనాలు పని గంటలు వంటి అనేక విజయాలను సాధించారని అన్నారు కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ నియంతృత్వ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి బిటి రణదివే స్ఫూర్తితో తమ హక్కుల కోసం ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, వెంకటన్న, రేణుక, మహేశ్వరమ్మ, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

నవ తెలంగాణ- నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ జి.శ్రీనివాస్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న జరుపుకొంటారని అన్నారు. 1948న ఏర్పాటైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజుల్లో మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీ ఉన్న లైఫ్‌లో ఆహారపు అలవాట్ల కారణంగా చాలామంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నారు. దీంతో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఈ 5 అలవాట్లు చేసుకుంటే చాలు. పౌష్టికాహారం, వేళకు భోజనం, విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోండి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవు. పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుంది. తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లొద్దు. అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయాలు తాగొద్దు. నిత్యం నీళ్ల తాగండి. రోజూ క్రమం తప్పకుండా నీళ్ల తాగడం ఆరోగ్యానికి చాలామంచిది. ఈ అలవాటు వల్ల బరువు తగ్గుతుంది. శరీరంలో ఉండే హానికర విషతుల్య పదార్థాలను బయటకు పంపేస్తుంది. డిహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. జీర్ణక్రియ, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మిమ్మల్ని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాయామం చేయండి. నిత్యం వ్యాయామం చేయడం వల్ల చురుగ్గా ఉంటారు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు దరిచేరవు. వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించండి. తగిన నిద్ర అవసరం. రాత్రి వేళ్లలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలామంచిది. మారుతున్న జీవన విధానంలో చాలామంది రాత్రిళ్ల ఎక్కువ సేపు మేల్కొని, తక్కువ నిద్రపోతున్నారు. మీరు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా 7 నుంచి 8గంటలు సేపు నిద్రపోవాలి. తగిన నిద్ర లేకపోతే ఊబకాయం, గుండె నొప్పి, రక్తపోటు, మధుమేహం సమస్యలు వస్తాయి. ఒత్తిడి దూరం చేసుకోండి, ఇటీవల ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న మరో అతి పెద్ద సమస్య ఒత్తిడి. దీనివల్ల మనసు ప్రశాంతత కోల్పోవడమే కాదు, ఆరోగ్యం కూడా అదుపుతప్పుతుంది. మీరు అతిగా ఒత్తిడికి గురైతే అది మీ ప్రాణానికే ప్రమాదకరం. ఈ నేపథ్యంలో ఒత్తిడి తగ్గించేందుకు అవసరమైన విధానాలను తప్పకుండా పాటించండి. యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందొచ్చు. మనలో వచ్చే కొవ్వు గడ్డలు, వివిధ వ్యాధుల గురించి తెలియపరిచారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, బాలాజీ రావు, పావని, నరడింహారావు, ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.





ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

నవ తెలంగాణ- నారాయణపేట రూరల్

నారాయణపేట మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్‌లో శనివారం రాత్రి నభుతో-నభవిష్యత్తు అనే విధంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒక అందమైన అలంకరణతో సభ ప్రారంభమై పాఠశాల యొక్క చరిత్ర, విభిన్న కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, విజయాలను ప్రదర్శించే మనోహరమైన స్కిట్‌తో లక్ష్మీపూర్ పాఠశాల చిన్నారి విద్యార్థులు ఒక మధురమైన ప్రదర్శనను ప్రదర్శించారు. విద్యార్థులు నడవడిక మమ్మల్ని కాపాడండి, మొబైల్, బస్సు నాటికలు, పాటలు, విద్యార్థుల ఉపన్యాసం, ప్రత్యేక దుస్తుల అలంకరణతో చేసిన సాంస్కృతిక కార్య క్రమాలతో ప్రావీణ్యాన్ని ప్రదర్శించి నభూతో-నభవిష్యత్ అనే విధంగా ఆహుతులను అలరించారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు, ఉపాధ్యాయులకు, అతిథులకు షడ్రసోపేతమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. వార్షికోత్సవ వేడుకల లక్ష్యం, జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేయడం, విద్య, ఇతర సహ-కరిక్యులర్ కార్యకలాపాలలో తమ అత్యుత్తమ ప్రతిభను అందించడం ద్వారా పాఠశాలకు ప్రతిభను తెచ్చేది విద్యార్థులే అని, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు సమాజిక స్పృహ కలిగి ఉండాలని జడ్పీ సీఈఓ జ్యోతి, ఏఎంఓ విద్యాసాగర్ సూచించారు. నారాయణపేట జిల్లాలో ఏ కార్యక్రమైనా లక్ష్మీపూర్‌లో ప్రారంభమవుతుందన్నారు. సమాజం భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధికి నిదర్శనం ఈ పాఠశాల అని విద్యాశాఖ అధికారులు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి క్రమశిక్షణతో చదివినట్లయితే భవిష్యత్తులో వారు ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. ఎంత చదివాం అని కాకుండా ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటారన్నారు. నేడు విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని ఆ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో మెళుకువలు పాటించి వాటిపై పూర్తి పట్టును సాధించాలన్నారు. కేవలం చదువే కాకుండా సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ ఈమేష్ శెట్టి, సెక్టోరియాల్ అధికారులు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్, పీఆర్టీయూ నాయకులు నర్సింహా రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘువీర్, జనార్ధన్, ఎంఈఓ గోపాల్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సొల్మన్ రాజు, గ్రామ పెద్దలు రామ్‌మోహన్, రామకృష్ణ, నర్సిములు, వెంకటరెడ్డి, డీఎస్ఓ భాను ప్రకాష్, జీహెచ్ఎమ్ బాలకిష్టప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటమ్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.





17.4 లీటర్ల లిక్కర్ పట్టివేత



నారాయణపేట రూరల్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్ పాడు గ్రామానికి చెందిన కాశప్ప అనే వ్యక్తి అక్రమంగా లిక్కర్ తీసుకొని నారాయణపేట నుండి బొమ్మన్ పాడుకు తీసుకు వెళ్తుంటే ఆదివారం నారాయణపేట శివారులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 17.4 లీటర్ల లిక్కర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. వాటి విలువ రూ.5,800 ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కాశప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరు అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తు వులు తీసుకువెళ్లరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేస్తామని ఎస్ఐ తెలిపారు.

భద్రత లేని బస్సు విండో అద్దాలు



నారాయణపేట రూరల్ : నారాయణపేట నుండి హైదరాబాద్ వెళ్లే బస్సు నం.టీఎస్ 06 జడ్ 0254 విండో అద్దాలు ఆదివారం పగిలి బస్సులో ప్రయాణిస్తున్న మహిళాపై పడినవి. పెద్ద ప్రమాదం ప్రయాణికురాలుకు తప్పిందని తోటి ప్రయాణికులు అంటున్నారు. కాలం చెల్లిన కిటికి అద్దాలు ఉండడం చేత ప్రయాణికులు భయాం దోళనకు గురయ్యారు. డిపో నుండి బస్సు బయటకు వెళ్ళే ముందు బస్సుని చెక్ చేసుకుని బయటకు తీయాలి. కానీ బస్సుని చెక్ చేసుకోకుండానే తీయడం ఎంత వరకు సమంజసమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై డిపో మేనేజర్‌ను నవ తెలంగాణ రిపోర్టర్ ఫోన్ ద్వారా సంప్రదించగా ఇక ముందు అలా జరగకుండా చూస్తామని విండో అద్దాలు సరి చేస్తామని డీఎం సమాధానం ఇచ్చారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ధన్వాడ : మండల కేంద్రంలో ఆదివారం క్రికెట్ లైవ్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచ్ జి.కృష్ణయ్య ప్రారంభించారు. గ్రామ క్రికెట్ లింగ్ స్టార్ ఆర్గనైజర్ గోవర్ధన్ వారి బృందం ప్రతి సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు గ్రామానికి తెలియజేస్తూ గ్రామంలో ఉన్న క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపేందుకు గ్రామంలో పోటీలు నిర్వహించారు. వేరే పట్టణాల్లో ఉన్న యువకులు ఈ గ్రామంలో ఉగాది ఉత్సాహంగా యువకులు పాల్గొని క్రికెట్ లింక్ స్టార్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌కు మొదటి బహుమతి రూ.10వేలు దాత మాజీ సర్పంచ్ జి.కృష్ణయ్య, రెండో బహుమతి రూ.5వేలు ఆర్.ఎం.పి రాజేష్, క్రికెట్ కప్పుల దాత వై.నర్సింహులు ఈ ఒక్క టోర్నమెంట్‌కు సహకరించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు క్రికెట్ ఆర్గనైజేషన్ తెలిపారు. కార్యక్రమంలో పీటీ తిరుమలేష్, రాజేష్, గ్రామ పెద్దలు గోపాల్, రామాంజనేయులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సౌకర్యం కల్పించాలి

- ప్రయాణికుల విజ్ఞప్తి

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ గేటు దగ్గర సమస్త పూర్ ఇట్లు కొల్లూర్ పెద్ద పొర్ల గ్రామాల నుండి నిత్యం ప్రయాణికులు విద్యార్థులు నారాయణపేట మక్తల్ ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణిస్తారు. ప్రయాణించేటప్పుడు కొల్లూరు గేట్ దగ్గర బస్సుల కోసం ఎదురుచూసినప్పుడు నీళ్ల దూపైతే తాగాలన్న నీళ్ల దొరకని పరిస్థితి నెలకొన్నది కొల్లూరు గేట్ దగ్గర ఎలాంటి నీటి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. మరోపక్క వేసవికాలం ఉండడంతో ప్రయాణికులకు చిన్నారులకు తాగడానికి నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది ఏర్పడింది. మరో పక్క పొలాల్లో పని చేస్తున్న రైతులకు నీటి సౌకర్యం లేకపోవడంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడే అవకాశం కనిపిస్తుంది. పశువులకు పక్షులకు నీటి ఇబ్బంది తప్పడం లేదు గతంలో కొల్లూర్ గేట్ దగ్గర చేతి పంపు ఉండేది గతంలో చేతి పంపు ద్వారా ప్రయాణికులు రైతులు నీళ్ల తాగేవారు ప్రస్తుతం దాదాపు 6 సంవత్సరాల నుండి చేతిపంపు పని చేయకపోవడంతో కనుమరుగైపోయింది. కొల్లూరు, పెద్దపొర్ల గ్రామాలు గేట్‌కు దాదాపు రెండు కిలో మీటర్ల నుండి రెండున్నర కిలోమీటర్లు దూరం వరకు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నీటి సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు.

